# <u>పత్రికా ప్రకటనార్థము</u>

ఆంధ్రప్రదేశ్ విద్యావార్షిక ప్రణాళికను అనుసరించి సృజనోత్సవము 2017 లోని భాగముగా 28.02.2017 న ప్రతీ పాఠశాలలో జాతీయ సైన్స్ దినోత్సవ కార్యక్రమము నిర్వహించి పాఠశాల స్థాయి నుండి విద్యార్థులను విజ్ఞానశాస్త్రం మరియు పరిశోధనలు గూర్చి ఆలోచింప చేయు విధముగా ప్రేరణ కలిగించవలసినదిగా శ్రీమతి ఆర్.ఎస్. గంగాభవాని విద్యాశాఖాధికారిణి, పశ్చిమగోదావరి జిల్లా వారు ఆదేశించియున్నారు.

ఇప్పటికే సృజనోత్సవము 2017 పురస్కరించుకుని ప్రతీ పాఠశాల స్థాయిలో 6 నుండి 8వ తరగతి విద్యార్థులు జూనియర్ విభగంగాను, 9 నుండి10 వ తరగతి విద్యార్థులు సీనియర్ విభాగంగాను వక్తృత్వం,వ్యాసరచన,చిత్రలేఖనం పోటీలు నిర్వహించుట జరిగినది.

ప్రతీ డివిజన్ స్థాయిలో ప్రథమ స్థానం పొందిన జూనియర్,సీనియర్ విద్యార్థులకు జిల్లా స్థాయిలో ఉదయం 11 గం.లకు ది 23.2.2017 న స్థానిక జి.యం.సి.బాలయోగి సైన్స్ పార్క్ నందు వక్తృత్వ విభాగంలో ***"మానవ మనుగడపై విజ్ఞానశాస్త్ర ప్రభావం"***, వ్యాసరచన విభాగంలో ***"విజ్ఞానశాస్త్ర పరిణామము"*** మరియు చిత్రలేఖనం నందు ***"ప్రకృతిపై శాస్త్రీయ/వైజ్ఞానిక అభివృద్ధి ప్రభావం"*** అను అంశములపై పోటీలు నిర్వహించబడును.

ఈ పోటీలలో ప్రథమ,ద్వితీయ మరియు తృతీయ స్థానములు పొందిన విద్యార్థిని, విద్యార్థులకు ది 28.02.2017 న స్థానిక జి.యం.సి.బాలయోగి సైన్స్ పార్క్ నందు జాతీయ సైన్స్ దినోత్సవంనాడు బహుమతి ప్రదానం చేయబడును.

ఈ పై కార్యక్రమము నిర్వహణ యందు పాఠశాల స్థాయిలో ప్రధానోపాధ్యాయులు,మండల స్థాయిలో మండ్ల విద్యాశాఖాధికారి మరియు డివిజన్ స్థాయిలో ఉపవిద్యాశాఖాధికారి నోడల్ అధికారిగా వ్యవహరిస్తారు.

జిల్లా స్థాయిలో జిల్లా సైన్స్ అధికారి నోడల అధికారిగా వ్యవహరిస్తారు. పై విషయములందు ఎటువంటి సందేహములున్నను సైన్స్ అధికారి సి.హెచ్.ఆర్.ఎం.చౌదరి సెల్.నెం:9440712412 కు ఫోన్ చేసి నివృత్తి చేసుకొనవచ్చును.

//sd//
జిల్లా విద్యాశాఖాధికారిణి,
పశ్చిమగోదావరి జిల్లా.

//tcfbo//
Ch.R.M.Chowdary
జిల్లా సైన్స్ అధికారి,
జి.యం.సి.బాలయోగి సైన్స్ పార్క్,
ఏలూరు.

## పత్రికా ప్రకటనార్థము

ఆంధ్రప్రదేశ్ విద్యావార్షిక ప్రణాళికను అనుసరించి సృజనోత్సవము 2017 లోని భాగముగా జిల్లాలోని వివిధ పాఠశాలలో పనిచేయుచున్న భౌతిక శాస్త్రము,జీవ శాస్త్ర ఉపాధ్యాయులకు ది 25.02.2017 న ఉదయం 11 గం.లకు భౌతిక శాస్త్ర ఉపాధ్యాయులకు **"ఉపాధ్యాయ జ్ఞాన ఆధునీకరణ - విద్యార్థి చదువుపై ప్రభావము"**, జీవశాస్త్ర ఉపాధ్యాయులకు **"శిక్షణ ,అధ్యాపనములో అంకాత్మక సాంకేతికశాస్త్ర ఉపయోగాలు "** అను అంశములపై ఒక రోజు చర్చాసభ నిర్వహించ బడును అని జిల్లా విద్యాశాఖాధికారిణి వారు తెలియచేసారు.

పై చర్చా సభలో చక్కటి నైపుణ్యం ప్రదర్శించిన ఉపాధ్యాయులకు ది 28.02.2017 న జాతీయసైన్స్ దినోత్సవము రోజున భౌతిక శాస్త్ర,జీవశాస్త్రము ప్రథమ,ద్వితీయ బహుమతులు ప్రదానం చేయబడును.

ఈ కార్యక్రమమునకు జిల్లా సైన్స్ అధికారి నోడల్ అధికారిగా వ్యవహరించెదరు.

//sd//
జిల్లా విద్యాశాఖాధికారిణి,
పశ్చిమగోదావరి జిల్లా.

//tcfbo//
Ch. R.M. Chowdary
జిల్లా సైన్స్ అధికారి,
జి.యం.సి.బాలయోగి సైన్స్ పార్క్,
ఏలూరు.